

8 పేజీలు మంగళవారం 29-7-2014

ప్రజాశక్తి

విజయవాడ




# తక్కువ ఖర్చుతో బెలారస్‌లో వైద్య విద్య

## వైట్‌బేక్ యూనివర్శిటీ వైస్ డీన్ అలీనా బెలియాకోవా

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

అతి తక్కువ ఖర్చుతో బెలారస్ దేశంలో వైద్య విద్యను పూర్తిచేయవచ్చుని, ఇక్కడి వైద్య విద్యకు ఎంసిఐ (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) అనుమతి ఇస్తుందని వైట్‌బేక్ యూనివర్శిటీ వైస్ డీన్ అలీనా బెలియాకోవా అన్నారు. ఎం.జి రోడ్డులోని హోటల్ గేట్‌వేలో సోమవారం ఉదయం విదేశాలలో వైద్య విద్య అనే అంశంపై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా ఇంటర్మీడియట్ సైన్సు గ్రూపులో 50 శాతం మార్కులు సాధించిన వారికి బెలారస్ దేశంలోని పలు వైద్య విశ్వవిద్యాలయాల్లో అతి తక్కువ ఖర్చుకే ఎంబిబిఎస్, ఎండి డిగ్రీలు పూర్తిచేయవచ్చుని తెలియజేశారు. ప్రవేశ పరీక్ష, డొనేషన్లు లేని విదేశీ వైద్య విద్యకు మన దేశంలోని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలపడంతో విదేశాలలో వైద్య విద్యను అభ్యసించేవారి సంఖ్య పెరుగుతుందని తెలిపారు. పూర్తి భద్రత, ఉత్తమ ప్రమాణాలతో విద్య, సౌకర్యాలు, అందుబాటు ఖర్చుతో యూరప్‌లోని బెలారస్ దేశం ఈ అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. తూర్పు యూరప్‌లోని బెలారస్ దేశం పోలెండ్, లాట్వియా, లిథుమేనియా, ఉక్రెయిన్, రష్యా దేశాలతో సరిహద్దులు కలిగి ఉందని పేర్కొన్నారు. 45 శాతం అడవులు, వేయికిపైగా నదులతో ప్రకృతి పచ్చదనం, సుందర వాతావరణం ప్రతిబింబించే ఈ దేశాన్ని నీలి దేశంగా వర్ణిస్తారని పేర్కొన్నారు. అక్షరాస్యత 99.7 శాతం, మానవాభివృద్ధి ఇండెక్స్‌లో ఉత్తమ వరుసలో 57వ స్థానంలో ఉందని తెలిపారు. 14 నోబెల్ అవార్డు గ్రహీతలు గల వర్ధమాన దేశంగా యూరప్‌లో బెలారస్ ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిబంధన ప్రకారం డాక్టర్ పేషంట్ నిష్పత్తి 1:250 కాగా, బెలారస్‌లో 1:200 ఉందన్నారు. మెడికో అబ్రాడ్ సంస్థ సిఇవో వి.ఆర్ రామ్ మాట్లాడుతూ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న మెడికో అబ్రాడ్ సంస్థ చైనా, బెలారుస్, రొమేనియాలలోని అనేక మెడికల్ యూనివర్శిటీలకు ప్రతినిధిగా వ్యవహరిస్తుందన్నారు. గత 12 సంవత్సరాలలో రెండు వేల మందికిపైగా విద్యార్థులను విదేశాలలోని వైద్య విద్యకు పంపించినట్లు తెలిపారు. బెలారస్‌లో వైద్య విద్యా సంస్థలలో డిగ్రీ పూర్తిచేసిన మెడికో అబ్రాడ్ విద్యార్థులు 2009 తర్వాత నుండి ఇండియాకు తిరిగొచ్చి ఎంసిఐ స్క్రీనింగ్ టెస్టు పూర్తి చేసుకుని ఇక్కడి ప్రభుత్వ, కార్పొరేట్ ఆసుపత్రులలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మెడికో అబ్రాడ్ బిజినెస్ మేనేజర్ ఎస్.వరుణ్ పాల్గొన్నారు.